PRGI Reg No. TGTEL/25/A0555
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

తెలంగాణ | సంపుటి : 01 | సంచిక :146 | పేజీలు : 8 | వెల రూ.5 | గురువారం. 11.06.2026
ఎడిటర్ : చెరుకు ఉపేందర్
Published From Rangareddy
Circulated by All Districts of Telangana and Andhra Pradesh




# ఢిల్లీ ఎన్డీయే భేటీలో ప్రత్యేక ఆకర్షణ..



ఢిల్లీ: ప్రభాత సూర్యుడు

ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన జాతీయ ప్రజాస్వామ్య కూటమి భాగస్వామ్య పక్షాల సమావేశంలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మోడీ ప్రభుత్వం విజయవంతంగా 12 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు. జవ హర్‌లాల్ నెహ్రూ రికార్డును అధిగమించి, భారతదేశంలో అత్యంత సుదీర్ఘకాలం సేవలు అందించిన ఎన్నికైన ప్రధానమంత్రిగా మోడీ నిలిచిన తరుణంలో కూటమి నేతలంతా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

**సందడిగా మారిన ఎన్డీయే సమావేశం**

ఈ ప్రత్యేక సమావేశంలో ప్రధాని మోడీ తన సహచర కూటమి నేతలతో కలిసి పశ్చిమ బెంగాల్ ప్రముఖ స్ట్రీట్ స్నాక్ 'ఝాల్ మురీ' తింటూ సందడి చేశారు. పశ్చిమ బెంగాల్ నేత సువేందు అధికారి స్వయంగా ప్రధాని మోడీకి, బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబిన్‌తో పాటు ఇతర ఎన్డీయే నేతలకు ఈ స్నాక్‌ను వడ్డించారు.

(మిగతా 3లో..)

# ఫ్యూచర్ సిటీలో ఎఫ్సీడీఏ ఆఫీస్ ప్రారంభం

## ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

ప్రభాత సూర్యుడుహైదరాబాద్:



కాంగ్రెస్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోన్న ఫ్యూచర్ సిటీలో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. ఫ్యూచర్ సిటీకి సింబల్?గా నిలవనున్న ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ భవనాన్ని సీఎం రేవంత్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఇతర మంత్రులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ఎఫ్సీడీఏ ఆఫీసును ప్రారంభించారు.

**ఎఫ్సీడీఏ భవనం ప్రత్యేకలు ఇవే..**

ఎఫ్సీడీఏ భవన నిర్మాణంలో పర్యావరణహితమైన 'సస్టైనబుల్ డిజైన్' పద్ధతులను పాటించారు. భవనం పైకప్పు మీద ఫోటో వోల్టాయిక్ షేడ్స్ అమర్చారు. ఇవి సోలార్ పవర్ను ఉత్పత్తి చేయడమే కాకుండా, లోపల సహజమైన చల్లదనాన్ని అందిస్తాయి. గ్రీన్ రూఫ్ గార్డెన్స్, నీటి పునరుద్ధరణ కోసం ప్రత్యేకమైన ఎకో ఎస్టీపీ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి రీచార్జ్ చేసే విధానం, వ్యర్థ జలాలను శుద్ధి చేసి మొక్కలకు వినియోగించడంలాంటివి పర్యావరణ పరిరక్షణకు అద్దం పడుతున్నాయి. భవనం చుట్టూ ఉండే ల్యాండ్ స్కేపింగ్లో దేశీయ మొక్కలకు ప్రాధాన్యత ఇస్తూ బయోడైవర్సిటీని కాపాడేలా చర్యలు తీసుకున్నారు. ఎయిర్ క్వాలిటీ మెరుగుపరచడానికి బయోఫిలిక్ డిజైన్ ద్వారా లోపలి గదుల్లో కూడా పచ్చదనాన్ని నింపేలా ఏర్పాట్లు చేశారు.నిర్మాణంలో వాడుతున్న గాజు ఫ్యాకేడ్ కేవలం అందం కోసమే కాకుండా, వెలుతురు ఉండడంతోపాటు ఉష్ణోగ్రతను తగ్గించేలా ఉంటుంది. (మిగతా 3లో..)

# జూన్ 15 నుంచి 'స్వచ్ఛ పాఠశాల'..

## పిలుపునిచ్చిన కేంద్ర మంత్రి బండి సంజయ్!



ప్రభాత సూర్యుడు:కరీంనగర్:

తెలంగాణలో వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విద్యార్థుల తల్లిదండ్రులకు, ప్రజలకు ఒక ముఖ్యమైన పిలుపునిచ్చారు. జూన్ 15వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా బడులు ప్రారంభం కాబోతున్నాయని, ఈ తరుణంలో తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి, రేపటి తరాన్ని గొప్ప విద్యావంతులుగా తీర్చిదిద్దాలని ఆయన ఆకాంక్షించారు. అంతకు ముందు ప్రధాని మోడీ 12 ఏళ్ల పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా కరీంనగర్‌లోని మహాశక్తి అమ్మవారి ఆలయాన్ని సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధాని మోడీ నాయకత్వంలో దేశం సర్వోన్నత స్థాయికి ఎదగాలని అమ్మవారిని కోరుకున్నాను.

(మిగతా 3లో..)

# తెలంగాణలో ఇక 'నో ఫ్రెండ్లీ పోలీసింగ్'..

## డీజీపీ సీవీ ఆనంద్ సంచలన ప్రకటన

ప్రభాత సూర్యుడుహైదరాబాద్:



రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా కఠిన నిర్ణయాలు తీసుకోనున్నట్లుగా రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. ఇకపై రాష్ట్రంలో ఫ్రెండ్లీ పోలీసింగ్ అనే మాటకు తావులేదని, నేరగాళ్ల పట్ల ఉక్కుపాదం మోపుతామని స్పష్టం చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణ, పెరుగుతున్న సైబర్ నేరాలు, డ్రగ్స్ నిర్మూలన, పోలీస్ విభాగాల పునర్వ్యవస్థీకరణపై కీలక ప్రకటనలు చేశారు. తెలంగాణలో మావోయిజం పూర్తిగా అంతమొందిందని డీజీపీ ప్రకటించారు. మారుతున్న కాలం, అవసరాలకు అనుగుణంగా పోలీస్ వ్యవస్థలో మార్పులు చేస్తున్నట్లుగా తెలిపారు. ఇందులో భాగంగానే అటవీ ప్రాంతాల్లో పోరాడేందుకు ఏర్పాటైన ఎలైట్ ఫోర్స్ 'గ్రేహౌండ్స్' విభాగాన్ని పునర్వ్యవస్థీకరిస్తున్నట్లు వెల్లడించారు. అందులోని సుమారు 1700 మంది సిబ్బందిని ప్రస్తుతం అత్యవసరంగా మారిన కొత్త విభాగాలైన సైబర్ క్రైమ్, నార్కోటిక్స్ వంటి విభాగాలకు బదిలీ చేస్తున్నట్లు డీజీపీ సీవీ ఆనందర్ పేర్కొన్నారు. (మిగతా 3లో..)

# పకడ్బందీ పరీక్షల తర్వాతే ప్రాజెక్టు ప్రారంభం

## : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



ప్రభాత సూర్యుడు మహదేవపూర్:

2027 వరకు ప్రాజెక్టు మరమ్మతులు పూర్తి చేసి సాగునీరు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం మేడిగడ్డ ప్రాజెక్టు పునరుద్ధరణకై జరుగుతున్న పరీక్షల పనులను పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. 2014 కంటే ముందే కాంగ్రెస్ ప్రభుత్వం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును 38 వేల కోట్లతో చేపట్టినట్లు తెలిపారు. అందులో భాగంగానే దాదాపు 11 వేల కోట్ల రూపాయల పనులు పూర్తి కాగా దాదాపు 30 శాతం పని జరిగిందని తెలిపారు. 2014 తరువాత ఏర్పడిన ప్రభుత్వం కావాలనే ప్రాజెక్టు డిజైన్ మార్పు చేసి మేడిగడ్డ ప్రాజెక్ట్ రూపకల్పన చేసినట్లు తెలిపారు. 16.50 లక్షలు ఎకరాలకు సాగునీరు అందించేందుకు చేపట్టిన ప్రాజెక్టు పనులు కావాలనే గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల చేయడం వల్ల ఇబ్బంది కలిగిందని, తప్పుడు నిర్ణయాలతో ప్రాజెక్టుకు కాలయాపన చేశారని తెలిపారు. దాదాపు 1,45,000 కోట్లతో మేడిగడ్డ బ్యారేజీ పనులు చేపట్టారని బ్యారేజీ లోపభూయిష్టమైన నిర్మాణం వల్ల కుంగడం జరిగిందని తెలిపారు. (మిగతా 3లో..)

# ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న మంత్రి జూపల్లి



(మిగతా 3లో..)

# హైదరాబాద్ ఎవరి జాగీరు కాదు..

## కాంగ్రెస్‌కు పవన్ కళ్యాణ్ స్ట్రాంగ్ కౌంటర్



ప్రభాత సూర్యుడు:హైదరాబాద్:

హైదరాబాద్ ఎవరి జాగీరు కాదని.. తెలంగాణకు రానివ్వం అనే వాళ్లకు తన సమాధానం ఇదేనని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. బుధవారం ఆయన జాతీయ మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఉత్తర, దక్షిణ భారతదేశాల మధ్య ప్రాంతీయ భేదాలను తీసుకురావడంపై తీవ్రస్థాయిలో స్పందించారు. ఆ లెక్కన చూస్తే ప్రధాని నరేంద్ర మోదీ గుజరాత్ రాష్ట్రానికి చెందినవారని అన్నారు. ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ కూడా గుజరాతీనే, ఆయన మాతృభాష హిందీ కాదని.. కానీ ఆయనే ఈ దేశాన్ని ఏకం చేశారని గుర్తు చేశారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న సీఎం ఉత్తర, దక్షిణ భారతం అంటూ మాట్లాడితే ఈ దేశంలో ఎవరూ బ్రతకలేరని అన్నారు. సామాన్య ప్రజలు, రాజకీయాలపై

(మిగతా 3లో..)

# అమరావతికి భారీ గుడ్ న్యూస్..

## కేంద్రప్రభుత్వం కీలక ప్రకటన

ప్రభాత సూర్యుడు , అమరావతి:



ఏపీ రాజధాని అమరావతి అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. అమరావతిలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కోసం భారీ నివాస సముదాయాన్ని నిర్మించేందుకు రంగం సిద్ధం చేసింది.

ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు కోసం రూ.2534 కోట్లను కేటాయిస్తూ కేంద్ర కేబినెట్ అధికారికంగా ఆమోదం తెలిపింది.

ఇందులో కామన్ సెంట్రల్ సెక్రటేరియట్ కోసం రూ.1299.08 కోట్లు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల నివాస సముదాయాలకు రూ.1234,91 కేట్లను కేటాయించింది. ఈ నిధుల విడుదలతో రాజధాని ప్రాంతంలో నిర్మాణ పనులకు మరింత ఊపు రానుంది.

**ఒకే చోట అన్ని రకాల కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు..**

ఈ ప్రాజెక్టులో భాగంగా ఒకే చోట అన్ని రకాల కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు కొలువుదీరేలా ప్రణాళికలు రూపొందించారు. (మిగతా 3లో..)

# భారత మానవ హక్కుల సంఘం ఏపీ శాఖ ఇంచార్జిగా గంగాధర్,ప్రధాన కార్యదర్శిగా బాలసుబ్రమణ్యం నియామకం





విజయవాడ జూన్ 10 ప్రభాత సూర్యుడు భారత మానవ హక్కుల సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ నూతన బాధ్యుల నియామకం జరిగింది. రాష్ట్ర ప్రభారి (ఇంచార్జి)గా విజయవాడకు చెందిన వుల్లూరి గంగాధర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గుంటూరు జిల్లా మంగళగిరికి చెందిన సి. హెచ్. (చక్రాల) బాలసుబ్రమణ్యం నియమితులయ్యారు. జాతీయ ప్రధాన కార్యాలయంలో జరిగిన దక్షిణాది రాష్ట్రాల సమీక్షా సమావేశంలో జాతీయ చైర్మన్ శ్రీ అనురాగ్ చంద్రవంశీ ఈ మేరకు వారి పేర్లను అధికారికంగా ప్రకటించారు. నూతనంగా నియమితులైన వీరిద్దరికీ జాతీయ చైర్మన్ అనురాగ్ చంద్రవంశీ నియామక పత్రాలు, గుర్తింపు కార్డులు, నీతి ఆయోగ్ ఆమోద సర్టిఫికెట్లను అందజేశారు. ఈ నియామకాలు తక్షణమే అమలులోకి వస్తాయని చైర్మన్ స్పష్టం చేశారు .

**నూతన బాధ్యుల నేపథ్యం:**

**వుల్లూరి గంగాధర్ (రాష్ట్ర ప్రభారి/ఇంచార్జి):**

గత 2002 నుండి ప్రజా ఉద్యమాలలో చురుగ్గా పాల్గొంటూ అనేక బాధ్యతలు నిర్వర్తించారు. ఆపదలో ఉన్న పేదలకు వెన్నుదన్నుగా నిలిచి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. కరోనా విపత్కర సమయంలో ఆయన చేసిన విశేష సేవా కార్యక్రమాలకు గాను అప్పటి జిల్లా కలెక్టర్ నుండి ప్రశంసలు అందుకున్నారు. ప్రస్తుతం వీరు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులుగా కూడా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

**సి. హెచ్. బాలసుబ్రమణ్యం (రాష్ట్ర ప్రధాన కార్యదర్శి):**

గుంటూరు జిల్లా మంగళగిరికి చెందిన వీరు గత 20 సంవత్సరాలుగా బ్యాంకింగ్ రుణాల మంజూరు విభాగంలో ఫ్రీలాన్సర్‌గా అపార అనుభవం గడించారు.

వివిధ బ్యాంకులతో సత్సంబంధాలు కలిగి ఉన్న వీరు, మీవీజు లోన్స్ విభాగంలో పలు పరిశ్రమలకు సుమారు రూ. 250 కోట్ల మేర సబ్సిడీతో కూడిన రుణాలను మంజూరు చేయించడంలో కీలక పాత్ర పోషించారు.

గతంలో 'భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్'లో పనిచేసిన సమయంలో అప్పటి ప్రధానమంత్రి శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి గారి చేతుల మీదుగా, అలాగే మాజీ గవర్నర్ శ్రీ రంగరాజన్ గారి చేతుల మీదుగా ప్రతిష్టాత్మక అవార్డులు అందుకున్నారు.

గత 16 సంవత్సరాలుగా మెడికల్ క్యాంపులు, అన్నదాన కార్యక్రమాలు తదితర అనేక సేవా కార్యక్రమాలను విరివిగా నిర్వహిస్తున్నారు.

**జూన్ 26న విజయవాడలో సమావేశం:**

జూన్ 26వ తేదీన విజయవాడలో జరగనున్న ప్రత్యేక సమావేశంలో జాతీయ చైర్మన్ శ్రీ అనురాగ్ చంద్రవంశీ పాల్గొంటారని, ఈ సందర్భంగా సంస్థ తదుపరి విధివిధానాలను, కార్యచరణను ఆయన ప్రకటిస్తారని నూతన ఇన్‌ఛార్జి గంగాధర్ తెలిపారు.

## ప్రధానమంత్రి మోదీ దీర్ఘాయుష్షు కోసం కీసరగుట్టలో ప్రత్యేక పూజలు

**రామలింగేశ్వర స్వామివారికి అభిషేకం నిర్వహించిన ఎంపీ ఈటల రాజేందర్**







కీసర జూన్ 10 ప్రభాత సూర్యుడు భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రధానిగా 12 సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ కీసరగుట్టలోని శ్రీ రామలింగేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకం నిర్వహించిన ఎంపీ ఈటల రాజేందర్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవించాలని ప్రార్థించారు. దేశ ప్రజలకు మరింత కాలం పాటు సేవలందించే శక్తి, ఆరోగ్యం, ఆయుష్షు ప్రసాదించాలని భగవంతుడిని వేడుకున్నారు. గత 12 సంవత్సరాలుగా ప్రధానమ ంత్రి మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి, సంక్షేమం, అంతర్జాతీయ గుర్తింపు వంటి అనేక రంగాల్లో విశేష పురోగతి సాధించిందని ఈటల రాజేం దర్ పేర్కొన్నారు. దేశాభివృద్ధి పథంలో మరి ంత ముందుకు సాగాలని, ప్రజలకు సేవ చేసే అ వకాశాన్ని మోదీకి భగవంతుడు కల్పించాలని ఆ కాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయ కు లు, కార్యకర్తలు, ప్రత్యేక ప్రార్థన లు నిర్వహి ం చారు.

## గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా..

**రేగులగూడెం సర్పంచ్ మోతే వీరస్వామి.**

సింగరేణి జూన్ 10 ప్రభాత సూర్యుడుసింగరేణి మండల పరిధిలోని రేగులగూడెం గ్రామపంచాయతీలో బుధవారం గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామ సభ సర్పంచ్ మోతే వీరస్వామి అధ్యక్షతన కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య, సర్పంచ్ మోతే వీరస్వామి పాల్గొని



సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఎంతో నమ్మకంతో సర్పంచ్ ఎన్నికల్లో గెలిపించారని గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని రాష్ట్ర ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకాలను అర్హులకు వర్తింప చేయడంలో కృషి చేస్తానని తెలిపారు. గ్రామపంచాయతీ అభివృద్ధికి ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సహకారంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాబోయే వ్యవసాయ సీజన్ లో రైతులు ఏలోబ ప్రభాని దృష్టిలో పెట్టుకొని భూమిని సాగు చేయాలని, వర్షాకాలం సీజన్లో గ్రామపంచాయతీ సీజన్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామ పంచాయతీ సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గం, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజాప్రతినిధే భక్షకుడైతే

**పేదవాడి బతుకు అరణ్యరోదనే!**
**అశ్వారావుపేటలో అరాచకం**
**తాతల నాటి అసైన్మెంట్ భూమిపై సర్పంచ్ దంపతుల కన్ను**
**కోర్టు ఆర్డర్లను సైతం బేఖాతరు చేస్తూ 8 ఎకరాల కబ్జాకు దౌర్జన్యం**
**బాధితుడు పెనుబోయిన శ్రీనుకు ప్రాణహాని**
**న్యాయం చేయండి అంటూ కన్నీటి విన్నపం!**



అశ్వారావుపేట, జూన్ 10 ప్రభాత సూర్యుడు గ్రామ ప్రథమ పౌరుడిగా ఉండి, ప్రజల సమస్యలను తీర్చాల్సిన ప్రజాప్రతినిధే అధికార మదంతో కండకావరం ప్రదర్శిస్తే ఆ ఊరి పేద ప్రజలకు దిక్కెవరు చట్టాన్ని గౌరవించాల్సిన వారే కోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తూ దౌర్జన్యాలకు దిగితే సామాన్యుడికి రక్షణ ఎక్కడిదంటూ బాధితులు వాపోతున్న సంఘటనలు అనేకం ఇటీవల కాలంలో దర్శనమిస్తున్నాయి. సరిగ్గా ఇలాంటి అన్యాయమే అశ్వారావుపేట మండలం గుర్రాల చెరువు గ్రామంలో వెలుగుచూసింది. దశాబ్దాలుగా నమ్ముకున్న భూమిని సర్పంచ్ దంపతులు రాజకీయాధికారంతో లాక్కోవాలని చూస్తుండడంతో, ఒక పేద రైతు కుటుంబం రోడ్డున పడే పరిస్థితి వచ్చింది.దశాబ్దాల సాగు.. ప్రభుత్వ రికార్డుల్లోనూ స్పష్టం!నారంవారిగూడెం పరిధిలోని సర్వే నంబర్ 108/35 లో గల మొత్తం 8 ఎకరాల భూమిని గతంలో ప్రభుత్వం పేద కుటుంబాలకు అసైన్మెంట్ (పట్టా) భూమిగా కేటాయించిందని, బాధితుడు పెనుబోయిన శ్రీను కుటుంబం తమ తాత ముత్తాతల కాలం నుండి ఈ భూమినే నమ్ముకుని, చెమటోడ్చి సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తోందని, ప్రభుత్వ రికార్డుల్లోనూ, రెవెన్యూ కాగితాల్లోనూ ఇది స్పష్టంగా అసైన్మెంట్ భూమిగానే నమోదై ఉందని, చట్టప్రకారం ఈ భూమిని అమ్మడానికి గానీ, కొనడానికి గానీ ఎవరికీ హక్కు లేదని ప్రభుత్వ చట్టాలు నొక్కి వక్కాణిస్తున్నాయి.పొలిటికల్ పవర్‌తో సర్పంచ్ దంపతుల దౌర్జన్యం!పరిస్థితి ఇలా ఉండగా, నారంవారిగూడెం గ్రామ సర్పంచి అసైన్మెంట్ భూమి 8 ఎకరాల భూమిపై కన్నేశారని, ఈ భూమి మాది అంటూ కొత్త రాగం అందుకుని, తమకున్న రాజకీయ అండతో భూమిని ఆక్రమించుకోవడానికి కుట్ర పన్నారని. అంతటితో ఆగకుండా, భూమికి అసలైన హక్కుదారుడైన పెనుబోయిన శ్రీను అనే నన్ను కనీసం భూమిలోకి కూడా రానివ్వకుండా అడ్డుకుంటున్నారని మీడియా ముందు వాపోయారు. ఎదిరిస్తే చంపేస్తాం అంటూ అడుగడుగునా బెదిరింపులకు దిగుతూ, భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు.కోర్టును సైతం ధిక్కరించి వ్యవసాయం!

తమ భూమిని కాపాడుకునేందుకు బాధితుడు శ్రీను పోలీస్ స్టేషన్ చుట్టూ, రెవెన్యూ అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోయింది. చివరకు న్యాయం కోసం ఆయన కోర్టును ఆశ్రయించానని, ప్రస్తుతం ఈ వివాదం కోర్టు పరిధిలో నడుస్తోందని, అయితే, సర్పంచ్ దంపతులకు చట్టం అన్నా, కోర్టులన్నా ఏమాత్రం భయం లేనట్టు ప్రవర్తిస్తున్నారని, కోర్టు ఆదేశాలను సైతం పూర్తిగా ధిక్కరించి, అదురు బెదురు లేకుండా అదే వివాదాస్పద భూమిలో దౌర్జన్యంగా వ్యవసాయం చేసుకుంటున్నారని, పెనుబోయిన శ్రీను ఆరోపిస్తున్నారు. ఇంత జరుగుతున్నా స్థానిక యంత్రాంగం మరియు ప్రభుత్వం వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.మా ప్రాణాలకు రక్షణ లేదుమేము తాతల కాలం నుండి ఈ భూమిని సాగు చేసుకుంటున్నాం. మాకు ప్రభుత్వం ఇచ్చిన పట్టా కాగితాలు ఉన్నాయి. కానీ సర్పంచ్ తనకున్న అధికార బలంతో మమ్మల్ని కోర్టుల చుట్టూ తిప్పుతూ, మా భూమిని లాక్కోవాలని చూస్తున్నారు. అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదు. కోర్టులో కేసు నడుస్తున్నా వినకుండా మాపై దౌర్జన్యం చేస్తున్నారు. మాకు సర్పంచ్ దంపతుల నుండి ప్రాణహాని ఉంది, ఉన్నతాధికారులే స్పందించి మా భూమి మాకు దక్కేలా చూడాలని బాధితుడు పెనుబోయిన శ్రీను తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నాడు.ఉన్నతాధికారులు స్పందించాలిరాజకీయ అండ చూసుకుని పేద రైతు పొట్టగొడుతున్న సర్పంచ్ అక్రమ భూకబ్జా యత్నంపై జిల్లా కలెక్టర్, రెవెన్యూ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ఉన్నత స్థాయి విచారణ జరపాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు. పొలిటికల్ పవర్‌తో చట్టాన్ని చేతుల్లోకి తీసుకున్న సర్పంచ్ కుటుంబంపై కఠిన చర్యలు తీసుకుని, పెనుబోయిన శ్రీను కుటుంబానికి న్యాయం చేయాలని మండల వ్యాప్తంగా ప్రజలు కోరుతున్నారు.

## తాలిపేరు ప్రాజెక్టు రోడ్డు మరమ్మత్తులు ప్రారంభం...



చర్ల జూన్ 10 ప్రభాత సూర్యుడు.లక్ష్మీ కాలనీ పంచాయతీ పరిధిలోని దోశిళ్ల పల్లి గ్రామం నుండి తాలిపేరు ప్రాజెక్ట్ మధ్యగల రోడ్డు మరమత్తు పనులు ప్రారంభమయ్యాయి. సర్పంచ్ శ్రీమతి పూనెం జోగ మహాలక్ష్మి మరియు ఉప సర్పంచ్ పూనెం సంతోషి, దగ్గర ఉండి పరిశీలించారు. వీరితోపాటు వార్డ్ సభ్యులు బీరబోయిన శేఖర్,కణితి అన్నపూర్ణ,తడికల శివకుమార్ ,కణితి విజయ్ కుమార్, పంచాయితీ రాజ్ జెఇ వాసు దేవరాజ్. పూనెం రామారావు,కణితి శ్రీను,మడకం శ్రీను,కణితి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం: సీపీ సుమతి

ప్రభాత సూర్యుడువనస్థలిపురం: రోడ్డు భద్రత పై ప్రజల్లో అవగాహన పెంపొందించి, రోడ్డు ప్రమాదాలను నియంత్రించడమే పోలీసుల ప్రధాన ల క్ష్యమని మ ల్కాజ్?గిరి సీపీ బి.సుమతి అన్నారు. బుధవారం మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలోని హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ ఆధ్వర్యంలో 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' 4వ విడతలో భాగంగా మహనీయుల విగ్రహాల సమీపంలో పోలీసులు 'అరైవ్ అలైవ్' రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీ బి.సుమతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను తగ్గించి భద్రమైన ప్రయాణ వాతావరణం కల్పించడం కోసం కృషి చేస్తున్నామన్నారు.పోలీస్? స్టేషన్? పరిధిలోని కుంట్లూరు చౌరస్తా టీ జంక్షన్?ను బ్లాక్? స్పాట్?గా గుర్తించామని, తరచూ రోడ్డు ప్రమాదాలు



జరుగుతున్న నేపథ్యంలో నివారణ చర్యల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో ముఖ్యంగా యువత ప్రాణాలు కోల్పోతుండడం ఆందోళనకరమని సీపీ పేర్కొన్నారు. హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ పెట్టుకోవడం, మద్యం సేవించి వాహనాలు నడపకపోవడం వంటి జాగ్రత్తలతో ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చన్నారు. 'మన ప్రాణం మన చేతుల్లోనే ఉంది' అని పేర్కొంటూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హయత్?నగర్?, మన్సూరాబాద్? డివిజన్ల మాజీ కార్పొరేటర్లు, బీజేపీ నాయకులు కళ్లెం నవజీవన్?రెడ్డి, కొప్పుల నర్సింహ్మారెడ్డి, ఎల్బీనగర్ జోన్?? డీసీపీ బి. అనురాధ, వనస్థలిపురం డివిజన్? ఏసీపీ కాశిరెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఫ్యూచర్ సిటీలో ఎఫ్సీడీఏ ఆఫీస్ ప్రారంభం

## ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

గతంలోనే సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన విధంగా.. భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రానికి వచ్చే పారిశ్రామిక పెట్టుబడులు, కీలక ఒప్పందాలన్నీ ఈ ఫ్యూచర్ సిటీ ప్రధాన కార్యాలయం నుంచే జరిగేలా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తున్నది.

ప్రపంచస్థాయి సంస్థలు ఇక్కడికి వచ్చినప్పుడు మన నగరం వైభవం ప్రతిబింబించేలా ఈ భవన నిర్మాణం పూర్తి చేశారు. ఎఫ్సీడీఏ భవనం ఫ్యూచర్ సిటీ విజన్ దిశగా తొలి అడుగులా నిలుస్తుంది. కేవలం కార్యాలయంగా మాత్రమే కాకుండా, ఇది ఒక నాలెడ్జ్ హబ్?లా కూడా సేవలందించనుంది. ఐటీ, ఫార్మా, ఇతర రంగాల ప్రతినిధులతో చర్చలు జరిపేందుకు ఇక్కడ ప్రత్యేకమైన కాన్ఫరెన్స్ హాల్స్ కూడా సిద్ధం చేశారు.

# అమరావతికి భారీ గుడ్ న్యూస్..

(మొదటి పేజీ తరువాయి)

పరిపాలనా సౌలభ్యం కోసం ఈ కార్యాలయాలన్నింటినీ ఒకే కాంప్లెక్స్‌లో, చతురస్రాకారంలో నిర్మించనున్నారు. దీనివల్ల వివిధ శాఖల మధ్య సమన్వయం పెరగడంతో పాటు, ప్రజలకు కూడా కేంద్ర ప్రభుత్వ సేవలు ఒకే చోట సులభంగా అందుబాటులోకి రానున్నాయి. మరోవైపు అటు రాష్ట్ర ప్రభుత్వం సైతం ఈ నిర్మాణాల కోసం 22.53 ఎకరాల భూమిని ఇప్పటికే కేటాయించింది. ఇందులో సెంట్రల్ సెక్రటేరియట్ కోసం 5.53 ఎకరాలు, మిగిలిన 17 ఎకరాల్లో కేంద్రప్రభుత్వ ఉద్యోగుల నివాస సముదాయం కోసం భూమిని రెడీ చేసింది.

**మరోసారి పెద్దపీట వేయడంపై హర్షం..**

రాజధాని అమరావతి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ఈ రూపంలో మరోసారి పెద్దపీట వేయడంపై హర్షం వ్యక్తమవుతోంది. విభజన హామీల అమలుతో పాటు ఏపీ అభివృద్ధికి కేంద్రం నిరంతరం అండగా నిలుస్తుందనడానికి ఈ నిర్ణయమే నిదర్శనమని రాష్ట్ర అధికార పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ భారీ కేటాయింపులు అమరావతి ప్రాంత రూపురేఖలను మార్చడమే కాకుండా, అక్కడ ఆర్థిక కార్యకలాపాలు వేగవంతం కావడానికి దోహదం చేస్తాయని భావిస్తున్నారు.

# జూన్ 15 నుంచి 'స్వచ్ఛ పాఠశాల'..

**బాధ్యతగా 'స్వచ్ఛ పాఠశాల' కార్యక్రమం..**

(మొదటి పేజీ తరువాయి)

కరీంనరగ్‌లో పూజా కార్యక్రమం అనంతరం.. పాఠశాలల ప్రారంభాన్ని పురస్కరించుకుని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ బడుల బాధ్యతను తాము భుజాన వేసుకుంటున్నట్లు బండి సంజయ్ ప్రకటించారు. ఇందులో భాగంగా విద్యాసంస్థల ప్రాంగణాలను శుభ్రంగా, ఆహ్లాదకరంగా మార్చేందుకు 'స్వచ్ఛ పాఠశాల' కార్యక్రమాన్ని చేపట్టబోతున్నట్లు వెల్లడించారు. సర్కారు బడులను బలోపేతం చేయడం ద్వారానే పేద పిల్లలకు నాణ్యమైన విద్య అందుతుందని, సమాజ హితం కోరే ఈ గొప్ప కార్యంలో ఉపాధ్యాయులు, యువత, ప్రజాప్రతినిధులు స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ పిలుపునిచ్చారు.

# ఢిల్లీ ఎన్డీయే భేటీలో ప్రత్యేక ఆకర్షణ..

**ఇంతకీ 'ఝాల్ మురీ' అంటే ఏమిటి?**

(మొదటి పేజీ తరువాయి)

'ఝాల్ మురీ' అనేది పశ్చిమ బెంగాల్, ముఖ్యంగా కోల్‌కతాలో అత్యంత ప్రాచుర్యం పొందిన వీధి ఆహారం (స్ట్రీట్ ఫుడ్). బెంగాలీ భాషలో 'ఝాల్' అంటే ఘాటు/కారం, 'మురీ' అంటే బొరుగులు (మురమురాలు) అని అర్థం. బొరుగులలో వేయించిన పల్లీలు, ఉల్లిపాయలు, టమోటాలు, ఉడికించిన ఆలుగడ్డ ముక్కలు, ప్రత్యేక మసాలాలు కలిపి దీనిని తయారు చేస్తారు. దీనికి ఉపయోగించే ఆవనూనె దీనికి ప్రత్యేకమైన ఘాటును, రుచిని ఇస్తుంది.

**గతంలోనూ మోదీ 'ఝాల్ మురీ' ముచ్చట!**

ప్రధాని మోదీకి ఈ బెంగాలీ స్నాక్ రుచి చూడటం ఇదే మొదటిసారి కాదు. గత పశ్చిమ బెంగాల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఝార్గ్రామ్‌లో జరిగిన బహిరంగ సభ ముగించుకుని హెలిప్యాడ్‌కు వెళ్తుండగా, రోడ్డు పక్కన ఉన్న ఒక సాధారణ ఝాల్ మురీ బండి వద్ద ప్రధాని మోదీ ఆగారు. అక్కడ స్థానిక వ్యాపారితో కాసేపు ముచ్చటించి, ఝాల్ మురీ కొనుగోలు చేసి తిన్న విషయం తెలిసిందే. అప్పట్లో ఆ వీడియో సోషల్ మీడియాలో సంచలనం సృష్టించింది.

# తెలంగాణలో ఇక 'నో ఫ్రెండ్లీ పోలీసింగ్'..

(మొదటి పేజీ తరువాయి)

**గంజాయి, డ్రగ్స్ నిర్మూలనే టార్గెట్..**

యువత భవిష్యత్తును చిన్నాభిన్నం చేస్తున్న గంజాయి, డ్రగ్స్ మహమ్మారిపై యుద్ధం ప్రకటిస్తున్నట్లు సీవీ ఆనంద్ తెలిపారు. రాష్ట్రంలో మాదకద్రవ్యాల సరఫరా, విక్రయాలను అడ్డుకునేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని, డ్రగ్స్ నెట్‌వర్క్‌లను పూర్తిగా ధ్వంసం చేస్తామని హెచ్చరించారు. టెక్నాలజీని వాడుకుంటూ అమాయకులను దోచుకుంటున్న సైబర్ కేటుగాళ్ల ఆట కట్టించేందుకు పోలీస్ సిబ్బందికి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంలో శిక్షణ ఇస్తున్నట్లుగా తెలిపారు. సైబర్ విభాగాన్ని మరింత బలోపేతం చేయనున్నట్లుగా పేర్కొన్నారు. స్థానికంగా శాంతిభద్రతలను కాపాడటంలో, క్షేత్రస్థాయిలో అద్భుతమైన పనితీరు కనబరుస్తున్న ఆదిలాబాద్ జిల్లా పోలీసులను డీజీపీ ప్రత్యేకంగా అభినందించారు.

# పశ్చిమబెంగాల్‌లో మంత్రులకు శాఖల కేటాయింపు

పశ్చిమబెంగాల్: ప్రభాత సూర్యుడు



పశ్చిమబెంగాల్‌లో మంత్రులకు శాఖలు కేటాయించారు. సీఎం సువేందు అధికారి హోంశాఖను తన వద్దే ఉంచుకున్నారు. గతంలో ఇళ్లల్లో పనిచేస్తూ జీవనం గడిపి, ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి మంత్రి పదవి దక్కించుకున్న కలితా మాఝీకి గృహనిర్మాణ శాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు అప్పగించారు. బెంగాల్ ఎన్నికల్లో తూర్పు వర్ధమాన్ జిల్లా ఔస్‌గ్రామ్ నియోజకవర్గం నుంచి కలితా టీఎంసీ అభ్యర్థిపై 12,535 ఓట్ల తేడాతో విజయం సాధించారు. మరోవైపు జర్నలిస్ట్ నుంచి రాజకీయ నాయకుడిగా మారిన స్వపన్ దాస్‌గుప్తాకు ఆర్థిక శాఖ మంత్రిగా బాధ్యతలు కట్టబెట్టారు. ఇక మిగతావాళ్లలో తపస్ రాయ్‌కి పరిశ్రమలు, వాణిజ్య శాఖలు అప్పగించారు. దిలీప్ ఘోష్‌కు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖలను కట్టబెట్టారు. ఇక సీనియర్ నాయకురాలు అగ్నిమిత్ర పాల్‌కు పట్టణాభివృద్ధి, పురపాలక వ్యవహారాల శాఖల బాధ్యతలు అప్పజెప్పారు. డాక్టర్ శరద్వత్ ముఖర్జీకి ఆరోగ్య శాఖ కేటాయించారు. జగన్నాథ్ ఛటోపాధ్యాయకు ఉన్నత విద్యాశాఖ. దూద్ కుమార్ మండల్‌కు వ్యవసాయ శాఖ బాధ్యతలు అప్పగించారు. దీపక్ బర్మన్‌కు పాఠశాల విద్యాశాఖ బాధ్యతలు కట్టబెట్టారు. శంకర్ ఘోష్‌కు పర్యాటక, పార్లమెంటరీ వ్యవహారాల శాఖలు అప్పగించారు. అర్జున్ సింగ్‌కు కార్మిక శాఖ, రవాణా శాఖలను కట్టబెట్టారు. ఇంద్రనీల్ ఖాన్‌కు క్రీడలు, యువజన, వినియోగదారుల వ్యవహారాల శాఖలను కేటాయించారు. మాలతీ రావరాయ్‌కి మహిళా, శిశు సంక్షేమాభివృద్ధి శాఖ బాధ్యతలు అప్పగించారు.

# ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న మంత్రి జూపల్లి

ప్రభాత సూర్యుడు: వీపనగండ్ల:

ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తన సొంత భూమిని మినీ స్టేడియం నిర్మాణానికి కేటాయించారు. వీపనగండ్ల మండల కేంద్రంలోని సర్వే నెం. 532/ఆ లో తన పేరిట ఉన్న నాలుగు ఎకరాల భూమిని క్రీడాకారుల అభివృద్ధి కోసం మినీ స్టేడియం నిర్మాణానికి అందజేస్తూ బుధవారం డిజిటల్ సంతకాలు చేశారు. గతంలో వీపనగండ్ల మండల పర్యటన సందర్భంగా యువత, క్రీడాకారుల అభ్యర్థన మేరకు మినీ స్టేడియం కోసం తన భూమిని ఇస్తానని మంత్రి జూపల్లి కృష్ణారావు హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం.. నాగర్‌కర్నూల్ జిల్లా కోడేర్ మండల తహశీల్దార్ కార్యాలయంలో భూ బదిలీ ప్రక్రియను పూర్తి చేస్తూ డిజిటల్ విధానంలో సంతకాలు చేశారు. వీపనగండ్ల మండల తహశీల్దార్ లాగిన్ ద్వారా నిర్వహించిన ఈ ప్రక్రియలో మంత్రి జూపల్లి కృష్ణారావు స్వయంగా డిజిటల్ సంతకం చేసి నాలుగు ఎకరాల భూమిని మినీ స్టేడియం కోసం కేటాయించారు. ఈ భూమి ప్రస్తుత మార్కెట్ విలువ సుమారు రూ. 1.50 కోట్లకు పైగా ఉంటుందని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ భూ బదిలీ ప్రక్రియకు సాక్షులుగా వీపనగండ్ల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు మునిగొండ గోపి, జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ డిజిటల్ సంతకాలు చేశారు. మంత్రి జూపల్లి కృష్ణారావు తీసుకున్న ఈ నిర్ణయంపై మండల ప్రజలు, యువకులు, క్రీడాకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంత యువతకు మెరుగైన క్రీడా సదుపాయాలు అందుబాటులోకి రావడంతో పాటు మండల, జిల్లా, రాష్ట్ర, స్థాయి క్రీడాకారులు తీర్చిదిద్దుకునేందుకు అవకాశం కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# హైదరాబాద్ ఎవరి జాగీరు కాదు..

(మొదటి పేజీ తరువాయి)

అవగాహన లేని వారు ఇలా మాట్లాడితే అర్థం చేసుకోవచ్చు, కానీ సీఎంల హోదాలో ఉన్నవారు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే ఖచ్చితంగా ఖండించాల్సిందేనని తేల్చి చెప్పారు. మరోసారి దేశాన్ని విడదీసేలా ఉత్తర-దక్షిణ కోణంలో మాట్లాడొద్దని పవన్ సీఎం రేవంత్‌కు హితవు పలికారు.

**తెలంగాణ రాజకీయాలపై స్పష్టత..**

తెలంగాణ జనసేనపై పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం తన పూర్తి దృష్టి ఆంధ్రప్రదేశ్‌పైనే ఉందన్నారు. కానీ, తెలంగాణలో తనకు బలమైన కేడర్ ఉందని స్పష్టం చేశారు. 2007 నుంచి, అంతకంటే ముందు నుంచి కూడా తెలంగాణ యువత తనను నమ్మి తనతోనే ఉన్నారని, తనకు తెలంగాణలో ఎన్నికల్లో పోటీ చేయాలనే ఆసక్తి లేదన్నారు. కానీ తమ నాయకులు, కేడర్ ద్వారా తెలంగాణ అభివృద్ధికి తాను పూర్తిగా కట్టుబడి ఉన్నానని పవన్ స్పష్టం చేశారు. తనను హైదరాబాద్ రావద్దంటూ బెదిరిస్తున్న కొన్ని శక్తులపై పవన్ విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ కాకుండా, ఓ జాతీయ పార్టీ ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టడం తనకు వింతగా అనిపించిందని పవన్ అన్నారు. హైదరాబాద్‌లో అడుగుపెట్టనివ్వబోమంటూ కొందరు అల్లరి మూకలను తనపైకి పంపుతున్నారని ఆరోపించారు. తన సొంత దేశంలో, తన మాతృభూమిలో తాను ఎక్కడికి వెళ్లాలో చెప్పడానికి ఎవరికీ హక్కు లేదని అన్నారు. తాను ఎవరి అనుమతి అడగడం లేదని, హైదరాబాద్ ఎవరి జాగీరు కాదని ఘాటుగా సమాధానమిచ్చారు. ఒకవేళ కాంగ్రెస్ పార్టీ కనుక తనను హైదరాబాద్ రావద్దని చెబితే.. అప్పుడు తాను రాహుల్ గాంధీకి ఓ మాట చెప్పాల్సి ఉంటుందని అన్నారు. రాహుల్ గాంధీకి అసలు దక్షిణ భారతదేశంతో ఏం సంబంధం ఉందన్నారు. ఆయన ఇక్కడి వాడు కాదు కదా అని తాను కూడా అనాల్సి వస్తుందంటూ కాంగ్రెస్‌కు పవన్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. నక్సలైట్‌గా మారాలనుకున్నా..

పవన్ కళ్యాణ్ తన టీనేజ్ రోజులను గుర్తు చేసుకుంటూ ఓ సంచలన విషయాన్ని బయటపెట్టారు. తన టీనేజ్ చివరి రోజుల్లో సమాజంలో ఉన్న అసమానతలను చూసి చలించిపోయానని పవన్ అన్నారు. ఒకానొక దశలో తుపాకీ పట్టి నక్సలైట్ గా మారిపోవాలని అనుకున్నానని తెలిపారు. సరిగ్గా అదే సమయంలో తన అన్న చిరంజీవి గమనించి సమాజానికి ఉపయోగపడే ఓ నిర్మాణాత్మకమైన మార్గం వైపు మళ్లించారని పవన్ కళ్యాణ్ వెల్లడించారు.

# పకడ్బందీ పరీక్షల తర్వాతే ప్రాజెక్టు ప్రారంభం

## : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

ప్రాజెక్టు కుంగడానికి గల కారణాలను లోతుగా విశేషణ చేసేందుకు సీడబ్ల్యూసీ, ఎన్డిఎస్ఏ వంటి ప్రతిష్టాత్మకమైన అనుభవం కలిగిన సంస్థలచే పరీక్షలు చేస్తున్నట్లు తెలిపారు. లోప భూయిష్టంగా నిర్మాణం ఉందని అంచనాలు తయారు చేశారని సాంకేతికంగా అత్యంత పకడ్బందీ పరీక్షలు నిర్వహించి ప్రాజెక్ట వినియోగంలోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎలాంటి రాజకీయ దురుద్దేశ్యం లేదని తెలిపారు. అన్నారం, సుందిళ్ల బ్యారేజీ మరమ్మతులు పనులు చేపట్టినట్లు తెలిపారు.

**2027 ఎండాకాలం వరకు పనులు పూర్తి..**

పునరుద్ధరణ పనులు చేయడానికి డిసైడ్ అండ్ డిజైన్ కన్సల్టెంట్ గా ప్రపంచ ప్రఖ్యాత సంస్థ ఆర్ఫీన్ అనే కంపెనీ ని సంప్రదించి ఐఐటీ బాంబే నిపుణులతో సంయుక్తంగా రీ డిజైన్ చేపట్టేందుకు పనులు చేస్తున్నారని తెలిపారు. ఎన్డీ ఎస్ఏ పరీక్షలు నిర్వహిస్తూ ఉపయోగవంతంగా ముందుకెళుతున్నట్లు తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వ కార్యాచరణ ఒక్కటే ఈ నెలాఖరు వరకు గానీ జూలై మొదటి వారం వరకు కానీ అన్ని పరీక్షలు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. వచ్చిన పరీక్షలు నివేదిక ఆధారంగా బ్యారేజ్ పునరుద్ధరణ డిజైన్ చేయాలని సంకల్పించినట్లు తెలిపారు. డిజైన్ అంత సిద్ధంగా ఉన్న తదుపరి సిడబ్ల్యుసి, ఎన్ డి ఎస్ ఏ అనుమతి తీసుకొని ఈ వర్షాకాలం కాగానే సుమారు నవంబర్ డిసెంబర్ మాసాలలో పనులు మొదలుపెట్టి ఒక వర్కింగ్ సీజన్లో పనులు పూర్తి చేసే ప్రయత్నం చేసి 2027 ఎండాకాలం వరకు పనులు పూర్తి చేయడానికి ఒక లక్ష్యంగా నిర్దేశించినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమానికి భారత సైన్యంలో అత్యంత నైపుణ్యం అత్యంత అనుభవం కలిగిన కల్నల్ పరిషిత్ మెహ్రా చైర్మన్ ఆధ్వర్యంలో ముందుకు పోతున్నట్లు తెలిపారు. కమిటీలో చాలామంది దేశ విదేశాల నుంచి నిపుణులు పెట్టి ఈ పరీక్షలు చేపడుతున్నట్లు తెలిపారు. పరీక్షలు ఎక్కడ వరకు వచ్చాయో పురోగతిని తనిఖీ చేసేందుకు తనిఖీకి వచ్చినట్లు తెలిపారు. పునరుద్ధరణ పనులు ప్రారంభించడానికి ముందే ప్రతి బ్యారేజ్,

ఫిజికల్ కండిషన్ తనకి చేస్తూ సమస్యలు ఉంటే మరమ్మతులు చేసేందుకు కార్యాచరణ చేపట్టనున్నట్లు తెలిపారు. తనిఖీలు కేంద్రాలకు వెళ్ళిన తర్వాత ఎనర్జీ డిస్ ప్లేస్మెంట్ కూడా పరిశీలన చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి

శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, ఇరిగేషన్ సెక్రెటరీ శ్రీధర్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి సిరిశెట్టి సంకీర్త్, సీఈ శ్రీనివాస్ గుప్తా, ఆర్డిఓ రవీందర్, ఇరిగేషన్ ఎస్ఈ దస్తగిరి, ఈఈ రమేష్, కన్సల్టెంట్ ఈఈ యాదగిరి, గ్రంథాలయ చైర్మన్ రాజబాబు, తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపిడిఓ సురేందర్, కాటారం మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుమల తదితరులు పాల్గొన్నారు..

## విద్యతోనే అభివృద్ధి..

# : వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



ప్రభాత సూర్యుడు : హన్మకొండ:

విద్య ద్వారానే సమాజం అభివృద్ధి చెందుతుందని, మానవ జాతి పురోగతికి విద్యే ప్రధాన ఆయుధమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. బుధవారం హన్మకొండలోని గోపాలపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రయాగ విద్యాపీఠ్ పబ్లిక్ స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన పాఠశాలను ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ.. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. విద్య అనేది కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యతలను పెంపొందించే విధంగా ఉండాలని అన్నారు. విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని, వారి ఆలోచనా విధానాన్ని విస్తరించేలా విద్యాబోధన జరగాలని సూచించారు. భవిష్యత్తు సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనేలా విద్యార్థుల్లో మనోధైర్యం, ఆత్మవిశ్వాసం పెంపొందించాల్సిన బాధ్యత విద్యాసంస్థలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్, రోహిణి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ సుధాకర్ రెడ్డి, షైన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ అధినేత కుమార్ యాదవ్, వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, మాజీ కార్పొరేటర్ సన్నీల్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ప్రయాగ విద్యాపీఠ్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్లు మంకన ప్రవళిక, చెరుకు వేణు ప్రసాద్, హరికృష్ణ రెడ్డి మాట్లాడుతూ.. గోపాలపురం ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ఈ విద్యాసంస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసే విధంగా విద్యా కార్యక్రమాలు రూపొందించామని పేర్కొన్నారు. ఆధునిక విద్యతో పాటు విలువల ఆధారిత విద్యను అందిస్తూ విద్యార్థులను అన్ని రంగాల్లో రాణించేలా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని వెల్లడించారు.

అనంతరం మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ మాట్లాడుతూ.. ఆహ్లాదకరమైన వాతావరణంలో పాఠశాల నిర్మాణం చేపట్టడం అభినందనీయమని అన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో విద్యను అభ్యసించడం వల్ల విద్యార్థులలో నేర్చుకునే సామర్థ్యం మరింత పెరుగుతుందని పేర్కొన్నారు.




# అందాల 'జాన్వీ'.. తెలుగులో సరైన ఛాన్స్ పడితే..

కానీ నటిగా తన టాలెంట్ ప్రూవ్ చేసుకునే విషయంలో మాత్రం ఆమె ఇంకా వెయిటింగ్ స్టేజ్ లో ఉన్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. స్టార్ హీరోల సరసన నటించే ఛాన్స్ కోసం ఎంతో మంది హీరోయిన్లు ఎదురుచూస్తుంటారు. కానీ బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ కు మాత్రం టాలీవుడ్ లో తొలి రెండు ఛాన్సులు ఎన్టీఆర్, రామ్ చరణ్ వంటి స్టార్ హీరోల పక్కన దక్కాయి. కెరీర్ పరంగా చూస్తే ఇది మంచి స్టార్టింగే. కానీ నటిగా తన టాలెంట్ ప్రూవ్ చేసుకునే విషయంలో మాత్రం ఆమె ఇంకా వెయిటింగ్ స్టేజ్ లో ఉన్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. దివంగత అతిలోకసుందరి శ్రీదేవి కుమార్తెగా బాలీవుడ్ లో అడుగుపెట్టిన జాన్వీ కపూర్,



తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకునేందుకు ట్రై చేస్తున్నారు. హిందీలో విభిన్నమైన కథలు, ఎమోషన్స్ కు ఇంపార్టెన్స్ ఉన్న రోల్స్ చేస్తూ నటిగా తన యాక్టింగ్ తో మంచి మార్కులు సంపాదించారు. అదే సమయంలో తెలుగు ప్రేక్షకుల ముందుకు కూడా వరుస క్రేజీ ప్రాజెక్టులతో వచ్చారు. ఎన్టీఆర్ హీరోగా, కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కిన దేవరతో జాన్వీ టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చారు. భారీ అంచనాల మధ్య విడుదలైన ఆ చిత్రంలో ఆమె తంగం పాత్రలో కనిపించారు. అయితే ఆ రోల్ లో కథలో ఆశించిన స్థాయిలో ఇంపార్టెన్స్ లేకపోవడంతో, జాన్వీ యాక్టింగ్ ను కంప్లీట్ రేంజ్ లో చూసే అవకాశం ప్రేక్షకులకు దక్కలేదు. ఆ తర్వాత రామ్ చరణ్ హీరోగా, బుచ్చిబాబు సానా దర్శకత్వంలో వచ్చిన పెద్దిలో ఆమె అచ్చియమ్మ రోల్ చేశారు. ఆ సినిమాపై కూడా అభిమానులు భారీ ఆశలు పెట్టుకున్నారు. కానీ విడుదల తర్వాత మరోసారి జాన్వీ పాత్ర గురించే చర్చ మొదలైంది. యాక్టింగ్ కు పెద్ద స్కోప్ లేకుండా, గ్లామర్ కే ఎక్కువ ఇంపార్టెన్స్ ఇచ్చారనే విమర్శలు సోషల్ మీడియాలో కనిపించాయి. దీంతో జాన్వీ రోల్స్ సెలక్షన్ పై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు స్టార్ హీరోల సినిమాల్లో భాగమవ్వడం కూడా పెద్ద విజయమేనని చెబుతుంటే, మరికొందరు మాత్రం ఆమె తన యాక్టింగ్ ను చూపించే పాత్రలను ఎంపిక చేసుకోవాలని సూచిస్తున్నారు.వరుసగా రెండు తెలుగు చిత్రాల్లోనూ పూర్తి స్థాయి పాత్రలు దక్కకపోవడం అభిమానులను కొంత నిరాశకు గురి చేసింది. అయితే దీనిని పూర్తిగా జాన్వీ నిర్ణయాల వల్లే జరిగిందని అనుకోకూడదని పలువురు ఫ్యాన్స్ అభిప్రాయపడుతున్నారు. ఎందుకంటే హిందీలో ఆమె ఇప్పటికే పలు విభిన్న పాత్రలు చేసి తన స్టామినా ప్రూవ్ చేసుకున్నారు. రోల్ కోసం కష్టపడే యాక్ట్రెస్ గా అనే పేరు కూడా సంపాదించారు. అయితే ఇప్పుడు పెద్ది తర్వాత జాన్వీ ఇక తెలుగు సినిమాలకు దూరమవుతారనే ప్రచారం జరుగుతోంది. కానీ అది నిజమని ఇప్పుడు తేల్చేయలేం. స్ట్రాంగ్ కథ, యాక్టింగ్ స్కోప్ ఉన్న పాత్ర దొరికితే ఆమె మరో తెలుగు ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశాలు ఉన్నాయి.

## 6 గంటల మేకప్.. 12 గంటల షూటింగ్.. కార్తీ డెడికేషన్‌కు అవాక్కవాల్సిందే!

ఇక మార్కెట్ పరంగా కూడా సర్దార్2పై ప్రత్యేక ఆసక్తి నెలకొంది. మొదటి భాగం సక్సెస్ కావడంతో ఈ సీక్వెల్‌కు తమిళంతో పాటు తెలుగు, హిందీ మార్కెట్లలో కూడా మంచి డిమాండ్ ఏర్పడింది.తమిళ స్టార్ హీరో కార్తీ కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ప్రాజెక్టలలో సర్దార్2 ఒకటి. డైరెక్టర్ పీఎస్ మిత్రన్ రూపొందిస్తున్న ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్‌పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే తాజాగా ఈ చిత్రానికి



సినిమాటోగ్రాఫర్‌గా పనిచేసిన జార్జ్ సి విలియమ్స్ చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో సినిమా చుట్టూ మళ్లీ భారీ హైప్ ఏర్పడింది. షూటింగ్ పూర్తై చాలా నెలలు గడిచినా రిలీజ్ డేట్ పై ఎలాంటి క్లారిటీ లేకపోవడంతో ఫ్యాన్స్ నిరాశ చెందుతున్న టైమ్ లో ఆయన వెల్లడించిన విషయాలు సినిమాపై ఆసక్తిని మరింత పెంచాయి. రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన జార్జ్ సి విలియమ్స్, సర్దార్2 తన కెరీర్‌లోనే అతి పెద్ద సినిమా అని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్ కోసం ఏకంగా 8 భారీ సెట్లను నిర్మించారని, దాదాపు 15 నెలల పాటు షూటింగ్ కొనసాగిందని వెల్లడించారు. సినిమా స్కేల్‌ను బట్టి చూస్తే ఇది సాధారణ సీక్వెల్ కాదని, మొదటి భాగాన్ని మించి మరింత భారీ స్థాయిలో రూపొందించారని ఆయన కామెంట్స్ సూచిస్తున్నాయి. ముఖ్యంగా సినిమాలోని ఎయిర్‌క్రాఫ్ట్ ఫైట్ సీక్వెన్స్ ఆడియన్స్ ను ఆశ్చర్యపరుస్తుందని, అలాగే ఇంటర్వెల్ బ్లాక్ థియేటర్లలో భారీ రెస్పాన్స్ ను తెచ్చుకునే అవకాశం ఉందని చెప్పారు. ప్రస్తుతం ఎడిటింగ్, సీజీ వర్క్ జరుగుతోందని, అన్ని పనులు పూర్తైన తర్వాత రిలీజ్‌పై మేకర్స్ త్వరలోనే నిర్ణయం తీసుకునే అవకాశముందని ఆయన సంకేతాలు ఇచ్చారు. అయితే జార్జ్ వ్యాఖ్యల్లో ఎక్కువగా ఎట్రాక్ట్ చేస్తోంది కార్తీ డెడికేషన్ గురించిన అంశమే. సర్దార్ పాత్ర కోసం ప్రత్యేకమైన మేకప్ ప్రాసెస్‌ను అనుసరించిన కార్తీ, పాత్రను నమ్మదగిన విధంగా చూపించేందుకు ఎన్నో కష్టాలు పడ్డారని ఆయన తెలిపారు. సాధారణంగా ఆ మేకప్ సుమారు ఆరు గంటల వరకు మాత్రమే పర్ఫెక్ట్‌గా ఉంటుందని, కానీ షూటింగ్ అవసరాల దృష్ట్యా కార్తీ ఎనిమిది నుంచి పన్నెండు గంటల వరకు నిరవధికంగా పనిచేసేవారని వెల్లడించారు. మేకప్ లిమిటేషన్స్ ఉన్నప్పటికీ షూటింగ్ ఆపకుండా ఫుల్ డెడికేషన్ తో పనిచేయడం తనను ఆశ్చర్యపరిచిందని జార్జ్ చెప్పారు. ఒక నటుడిగా మాత్రమే కాకుండా కథ, పాత్ర, టెక్నికల్ అంశాలపై కూడా కార్తీకి ఉన్న అవగాహన సినిమా క్వాలిటీని మరింత పెంచిందని ఆయన ప్రశంసించారు. ఇక మార్కెట్ పరంగా కూడా సర్దార్2పై ప్రత్యేక ఆసక్తి నెలకొంది. మొదటి భాగం సక్సెస్ కావడంతో ఈ సీక్వెల్‌కు తమిళంతో పాటు తెలుగు, హిందీ మార్కెట్లలో కూడా మంచి డిమాండ్ ఏర్పడింది. భారీ యాక్షన్ ఎపిసోడ్లు, ఇంటర్నేషనల్ లెవెల్ విజువల్స్, స్పై థ్రిల్లర్ ఎలిమెంట్స్ కారణంగా ఈ సినిమా కార్తీ కెరీర్‌లోనే అతిపెద్ద పాన్ ఇండియా రిలీజ్‌గా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇటీవల కొన్ని సినిమాలు ఆశించిన స్థాయిలో విజయాన్ని అందుకోకపోవడంతో కార్తీకి కూడా ఒక బలమైన కమర్షియల్ హిట్ అవసరమైన పరిస్థితి ఉంది. ఈ నేపథ్యంలో జార్జ్ సి విలియమ్స్ కామెంట్స్ వింటుంటే, సర్దార్2 కేవలం మరో సీక్వెల్ మాత్రమే కాకుండా కార్తీ కెరీర్‌ను కొత్త స్థాయికి తీసుకెళ్లే ప్రాజెక్ట్‌గా మారే అవకాశాలు ఉన్నాయని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇప్పుడు అభిమానుల దృష్టి మొత్తం రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ పైనే నిలిచింది.

# త్రిష.. మళ్లీ కొత్త చర్చేంటి?



విజయ్ కు చెందిన తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీలో త్రిష చేరబోతున్నారనే వార్తలు గత కొంతకాలంగా వినిపిస్తున్నాయి. సీనియర్ బ్యూటీ త్రిష పేరు మరోసారి తమిళ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. స్టార్ హీరో విజయ్ సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత నుంచి త్రిష పొలిటికల్ ఎంట్రీపై ఓ రేంజ్ లో చర్చలు జరుగుతున్నాయి. విజయ్ తో ఆమెకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయంటూ జరుగుతున్న ప్రచారం, ఇటీవల ఇద్దరూ కొన్ని సందర్భాల్లో కలిసి కనిపించడం వంటి పరిణామాలు ఆ చర్చలు మరింత పెంచాయి. విజయ్ కు చెందిన తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీలో త్రిష చేరబోతున్నారనే వార్తలు గత కొంతకాలంగా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా విజయ్ తన తిరుచ్చి అసెంబ్లీ స్థానానికి రాజీనామా చేసిన నేపథ్యంలో అక్కడ జరిగే ఉప ఎన్నికలో త్రిష బరిలోకి దిగుతారనే ప్రచారం గట్టిగా జరిగింది. అయితే దీనిపై పార్టీ నాయకుల నుంచి ఎలాంటి అఫీషియల్ అనౌన్స్మెంట్ రాలేదు. చివరికి ఆ ప్రచారం నిజం కాలేదు. ఇక త్రిష ప్రస్తుతం పలు చిత్రాలతో బిజీగా ఉన్నారు. చేతిలో ఉన్న సినిమాలను పూర్తి చేయడంపైనే ఆమె దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. దీంతో రాజకీయాల్లోకి ఆమె ఎంట్రీ ఇప్పట్లో ఉండదనే వార్తలు వచ్చాయి. అయినప్పటికీ సరైన సమయంలో ఆమె రాజకీయాల్లోకి రావచ్చనే ఊహాగానాలు మాత్రం కొనసాగు తూనే ఉన్నాయి. ఆ మొత్తం వ్యవహారానికి మరో కారణం కూడా ఉంది. 2004లో ఓసారి త్రిష సరదాగా మాట్లాడుతూ "నాకు తమిళనాడు ముఖ్యమంత్రి కావాలని ఉంది.. మరో పదేళ్లు ఆగండి" అంటూ అప్పుడు చేసిన వ్యాఖ్యలు ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఇప్పుడు విజయ్ రాజకీయాల్లో అదరగొట్టిన వేళ.. ఆ పాట వీడియోను నెటిజన్లు మళ్లీ వైరల్ చేయడంతో పొలిటికల్ ఎంట్రీ కచ్చితంగా ఉంటుందని ప్రచారం జరుగుతోంది. అలాగే విజయ్ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి త్రిష హాజరు కావ డం కూడా చర్చనీయాంశమైంది. దీని పొలిటికల్ సిగ్నల్ గా కొందరు భావిస్తే, మరికొందరు మాత్రం ఫ్రెండ్లీ అటెండెన్స్ గా చూస్తున్నారు. మరోవైపు విజయ్ రిజైన్ చేసిన స్థానంలో త్రిష పోటీ చేస్తారనే వార్తలు వచ్చినప్పటికీ, ఆ స్థానానికి రాఘవ లారెన్స్ పేరు వినిపించడం కొత్త ట్విస్ట్ గా మారింది. అయితే ఆ ఊహాగానాలన్నింటికీ త్రిష ఇటీవల తన న్యాయవాది ద్వారా విడుదల చేసిన లీగల్ స్టేట్మెంట్ తో చెక్ పెట్టేందుకు కూడా ప్రయత్నించారు. తనను ఏ రాజకీయ పార్టీతోనూ లింక్ పెట్టవద్దని, తాను కేవలం నటిగా మాత్రమే గుర్తింపు పొందాలని ఆమె స్పష్టం చేశారు. వ్యక్తిగత జీవితానికి సంబంధించిన విషయాలు పబ్లిక్ చర్చగా మార్చడం సరికాదని పేర్కొన్నారు. అంతేకాదు, తన పేరును రాజకీయ వివాదాల్లోకి లాగుతూ తప్పుడు ప్రచారం చేస్తే చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. రాజకీయాలకు దూరంగా కొనసాగుతున్నానని త్రిష స్పష్టం చేశారు. ఏదేమైనా త్రిష పొలిటికల్ ఎంట్రీపై ఇప్పటి వరకు ఎలాంటి క్లారిటీ లేదు.

## బాలయ్యకి స్పెషల్ విషెస్ తెలిపిన NBK 111 టీం!




నేడు నటసింహం బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లో బాలయ్య అభిమానులు తన పుట్టినరోజును ఆఫ్ లైన్, ఆన్లైన్ రెండిట్లో జరుపుకుంటున్నారు. దీనితో పాటుగా బాలయ్య కెరీర్ 111 వ సినిమా అప్డేట్ కూడా నేడు సాయంత్రం రివీల్ కానుండగా ఈ సినిమా మేకర్స్ ఇచ్చే ట్రీట్ కోసం అంతా ఎదురు చూస్తున్నారు.అయితే బాలయ్యతో దర్శకుడు గోపీచంద్ మలినేని మరియు లేటెస్ట్ బాల బస్టర్ 'పెద్ది' నిర్మాత వెంకట సతీష్ కిలారు వర్క్ చేస్తున్న సంగతి తెలిసిందే. మరి వీరి టీం ఇపుడు బాలయ్యని ప్రత్యేకంగా కలిసి తమ స్పెషల్ విషెస్ ని బాలయ్యకి అందించారు.దర్శకుడు అలానే నిర్మాతలు బాలయ్యకి పుష్పగుచ్ఛాన్ని అందజేసి అందరూ హ్యాపీ ఫేసెస్ లో కనిపిస్తున్నారు. అలానే ఈ సాయంత్రం జరగనున్న విధ్వంసం కోసం అంతా సిద్ధంగా ఉండాలని సినిమా ట్రీట్ కోసం అలర్ట్ చేస్తున్నారు.

## షాకింగ్.. యష్ 'టాక్సిక్' ఏకంగా అప్పటికి షిఫ్ట్?




కన్నడ రాకింగ్ స్టార్ యష్ హీరోగా రుక్మిణి వసంత్, తారా సుతారియా, హుమా ఖురేషి అలాగే కియారా అద్వానీ, నయనతారలు ప్రధాన పాత్రల్లో దర్శకురాలు గీతూ జోసెఫ్ తెరకెక్కించిన భారీ పాన్ ఇండియా చిత్రమే "టాక్సిక్". ఈపాటికే ఎప్పుడో విడుదల కావాల్సిన ఈ సినిమా అనుకున్న రేంజ్ లో బిజినెస్ అలానే హైప్ ని బిల్డ్ చేసుకోలేక మంచి సమయం కోసం ఎదురు చూస్తుంది.ఇలా టాక్సిక్ చిత్రం రిలీజ్ ఎప్పుడు అనేది అభిమానుల్లో సస్పెన్స్ గా మారితే ఓ షాకింగ్ బజ్ ఇపుడు వినిపిస్తుంది. దీని ప్రకారం టాక్సిక్ సినిమా ఏకంగా ఈ ఏడాది అక్టోబర్ కి షిఫ్ట్ అయ్యింది అనే కొత్త టాక్ స్టార్ట్ అయ్యింది. కన్నడ సినీ వర్గాల్లో కూడా ఇదే సమయంలో సినిమా రావచ్చనే గట్టిగా వినిపిస్తుంది.అక్టోబర్ మొదటి వారంలో కానీ మూడో వారంలో కానీ సినిమా వచ్చే ఛాన్స్ ఉన్నట్టుగా లేటెస్ట్ బజ్. మరి దీనిపై అధికారిక క్లారిటీ ఇంకా రావాల్సి ఉంది.

# రజనీకాంత్‌ని అనుకరించి చేతులు కాల్చుకున్న మాధవన్!



పరిశ్రమలో ఇతరులను గుడ్డిగా అనుకరించడం వల్ల వచ్చే నష్టాలను మాధవన్ ఈ సందర్భంగా ప్రస్తావించారు.మాధవన్ అలియాస్ మ్యాడీ ప్రస్తుతం పోషిస్తోన్న పాత్రలు చూస్తుంటే? ఇతడు ఒకప్పటి లవర్ బోయేనా? అన్న సందేహం రావడం సహజం. ఒకప్పుడు లవర్ బోయ్ గా ఇండస్ట్రీని ఓ ఊపు ఊపిన మ్యాడీ ఇప్పుడు వయసుకు తగ్గ పాత్రలు పోషిస్తూ భారతీయ చలన చిత్ర పరిశ్రమలో ప్రత్యేక నటుడిగా హైలైట్ అవుతున్నారు. 2 తాజాగా మాధవన్ సినీ ప్రస్థానంలోని ఓ ఆసక్తికర సంఘటన రివీల్ చేసారు. కెరీర్ తొలినాళ్లలో ఒక చిత్ర విజయం కోసం తాను తీసుకున్న తప్పుడు నిర్ణయం వల్ల ఎదురైన పరాజయం తన ఆలోచనా విధానాన్ని ఎలా మార్చాయెా వివరించారు. పరిశ్రమలో ఇతరులను గుడ్డిగా అనుకరించడం వల్ల వచ్చే నష్టాలను మాధవన్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. మాధవన్ కెరీర్ ప్రారంభంలో ఒక సినిమా షూటింగ్ సమయంలో ఆ చిత్ర దర్శకుడు .. కొందరు పంపిణీదారులు ఆయనకు ఓ సలహా ఇచ్చారుట. బాక్స్ ఆఫీస్ వద్ద సినిమా భారీ విజయం సాధించాలంటే అప్పటికే సూపర్ స్టార్‌గా వెలుగుతున్న రజనీకాంత్ శైలిని, ఆయన బాడీ లాంగ్వేజ్‌ను అనుకరించాలని ఒత్తిడి తెచ్చారట. రజనీకాంత్ మేనరిజమ్స్ ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అవుతాయని.. కాబట్టి ఆ తరహాలోనే నటిస్తే మాధవన్ కెరీర్‌కు ప్లస్ అవుతుందని నమ్మబలికారట. ఆ సలహాను నమ్మి మాధవన్ సహజసిద్ధమైన నటనను పక్కనబెట్టి రజనీకాంత్ మార్కు స్టైల్‌ను అనుకరిస్తూ ఆ చిత్రంలో నటించారు. అయితే ఆ సినిమా రిలీజ్ అనంతరం బాక్స్ ఆఫీస్ వద్ద ఘోర పరాజయాన్ని చవిచూసింది. ప్రేక్షకులు మాధవన్‌ను ఆ పాత్రలో అస్సలు అంగీకరించలేకపోయారు. రజనీకాంత్ మేనరిజమ్స్ కేవలం ఆయనకు మాత్రమే సెట్ అవుతాయని.. వేరొకరు చేస్తే అది హాస్యాస్పదంగా మారుతుందని ఈ పరాజయం ద్వారా గ్రహించినట్లు గుర్తు చేసుకున్నారు. దీంతో జీవితంలో గట్టి నిర్ణయం తీసుకున్నారు. హిందీలో -డేటా కా టట్టూ- గా మారకూడదని గట్టిగా నిశ్చయించుకున్నారు. ఈ పదానికి అర్థం ఏమిటంటే కేవలం అంకెలు, బాక్స్ ఆఫీస్ లెక్కలు, లేదా ఎవరో చెప్పిన ఫార్ములాలను గుడ్డిగా నమ్మి పని చేసే నిర్ణయాత్మక యంత్రం గా మారకపోవడం. పరిశ్రమలో వాణిజ్య సమీకరణాల కోసం ఒరిజినాలిటీని చంపు కోకూడదనేది దీని ముఖ్య ఉద్దేశం. ఆ పరాజయం తర్వాత మాధవన్ ఇంకెప్పుడు ఇతరుల శైలిని అనుకరించే ప్రయత్నం చేయలేదన్నారు. -చెలి-, -రంగ్ దే బసంతి-, -తను వెడ్స్ మను-, -రాకెట్రీ-వంటి చిత్రాల వరకు కేవలం తన సొంత నటనపైనే నమ్మకం ఉంచారు.

Published & Owned by CHERUKU UPENDAR on behalf of HAMSA PUBLICATIONS,Pulblished at H.No:7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR,ABDULLAPURMET MANDAL,Hayanthnagar,Rangareddy District/Hyderabad City,Telangana-Pin:501505. Printed by RATNA GRAPHICS at H.No.2-3-703/7,Tirumala Nagar Colony,Police Lane,Amberpet, Hyderabad-500 013 Telangana.Editor: CHERUKU UPENDAR E-mail:prabhathasuryudueditor@gmail.com PRGI Reg No:TGTEL/25/A0555